మార్గము. గనుక స్నేహితుడా! నమ్మి రక్షణ పొందుము. నేడే దానిని అవలంభించుము. ఇదే అనుకూల సమయము - ఇదే రక్షణ దినము (2కొరింథి. 6:2) [''రేపటి దినమునుగూర్చి అతిశయపడకుము ఏదినము ఏది సంభవించునో అది నీకు తెలియదు'' (సామెత.27:1)ఈమాటలు పదేపదే నీకు గ్రహింపయ్యేవరకు చదువుము. ఈ కరపత్రమును ఒకమూల పడవేయక-నీ రక్షణను గూర్చిన విషయము నీకు తేటతెల్లమగువరకు పదేపదే చదువుము. నీ ఆత్మలోకములోని భాగ్యమంతటికన్న ఎక్కువ విలువైనది. ''ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము? మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలుగును. (మార్కు 8:36-37) అని యేసుస్వామి పలుకుచున్నాడు. నీవు రక్షింపబడియున్నాననే నిశ్చయతపొందవలెను.నీకు రక్షణ అన్నిటికంటే ముఖ్యావసరమైనది నీ ప్రాణమును నీవు పోగొట్టుకొనిన యెడల నీవు మోక్షమును పోగొట్టుకొందువు-సమస్తమును పోగొట్టుకొందువు. ఈ దినమే నీవురక్షణ పొందుటకు పరాత్పరుడైన దేవుడు నీకు సహాయమునను గ్రహించును గాక.



ఆయన నిన్ను రక్షించి కాపాడును.

''సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మ దగినవాడు. మీరు సహింప గలిగినంత కంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడా తప్పించుకొను మార్గమును కలుగజేయును'' (1కొరింథి. 10:13) అని దైవాత్మ సెలవిచ్చుచున్నాడు. నీవు నమ్మితే ఆయన నిన్ను విడువడు.

నీ యుద్దేశములపైన ఆనుకొనవద్దు. అవి మారిపోవుచుండును. దేవుని వాగ్దానములపై ఆధారపడుము. అవి ఎన్నడు మార్పుచెందవు. నీవు రక్షింపబడిన తర్వాత నీ ఆత్మీయ జీవితము యొక్క అభివృద్ధికై నీవు చేయవలసిన మూడు విషయములు ఉన్నవి. 1 ప్రార్థన (ఇది నీవు దినము దేవునితో మాట్లాడుట) 2 దైవ గ్రంథము(బైబిలు)ను చదువుట (దీనిద్వార దేవుడు నీతో మాట్లాడును). 3 సాక్ష్యము (నీకు కలిగిన రక్షణనుగూర్చి యితరులకు చెప్పుట) ఇవి నిన్ను రక్షణయందు స్థిరపర్చును. ''మనుష్యుల యెదుట నన్ను ఒప్పు



కొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేను వానిని ఒప్పుకొందును'' (మత్తయి 10:32) అని యేసుస్వామి అభయమిచ్చుచున్నాడు.

నీవు రక్షింపబడితే మాకు వర్తమానము పంపించుము మేమున్ను నీతో సంతోషించి నీ కొరకు ప్రార్థింతుము.

నశించుచున్నవారికి సువార్త అందించు ఆశకలిగియున్న యెడల, మాకు వ్రాయండి ఈ పత్రికలు పంపించెదము.



# రక్షింపబడుటకు దేవుడనుగ్రహించిన సూక్ష్మమార్గము

పోర్డు పోర్టరుగారు రచించిరి.

''నీ వాక్యప్రవేశము వెలుగు కలుగ జేయును.''
కీర్తనలు 119.130

నా స్నేహితుడా!

జీవితమును గూర్చిన ప్రాముఖ్యమైన ప్రశ్న యొకటి నిన్నడుగుచున్నాను. నిత్యత్వమందు నీకు కలుగు ఆనందము లేక దుఃఖము ఈప్రశ్నపై ఆధారపడియున్నది. ఆ ప్రశ్న "నీవు రక్షించబడితివా?" నీవు పలాని క్రైస్తవ సంఘమందుచేరుటకాదు. నీవుఎంతమంచివాడవో యనియుకాదు గాని "నీవు రక్షించబడితివా?" యని. రక్షించబడకుండా ఎవ్వరు స్వర్గమునకు పోజాలరు. దైవాశీర్వాదములు పొందనేరరు. బైబిలులో యోహాను 3:7 నందు యేసు భగవానులు, నికోదేమనుశాస్త్రితో స్వర్గప్రవేశము పొందవలెనన్న "నీవు తిరిగిపుట్టవలయును" అని చెప్పియున్నాడు. దేవుడు వేదమునందు రక్షణపొందుటకు ఒక్కేమార్గమును చూపించియున్నాడు ఇది సులువైనమార్గము నీవు నేడే రక్షణపొందగలవు. స్నేహితుడా మొదట నీవు పాపివైయున్నాననే ఎరుక కలిగియుండవలెను "ఒక్కడును నీతిమంతుడు లేడు" (రోమా3:10) ఏభేదమునులేదు, అందరు పాపముచేసిదేవుడుఅనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా. 3:23) అని వేదము చెప్పుచున్నదిగనుక నీవు పాపివైయున్నాననే ఎరుక లేనివాడవైతే రక్షింపబడలేవు. పాపముచేయు ప్రతివానికి మరణదండన విధింపబడియున్నది.



"పాపము వలన వచ్చు జీతము మరణము." (రోమ 6:23) "పాపము పరిపక్వమైమరణమును కనును" (యాకోబు 1:15) దీనిభావము-దేవునికి దూరస్తుడవై నరక (యమలోకము) మందు నిత్యముగా మహావేదన ననుభవించుట.

అయితే స్నేహితుడా! దేవుడునిన్ను ఎంతో ప్రేమించి-నీకు ప్రతిగా నీ పాపపరిహారార్థ శిక్షను భరించి, నీ మరణమును పొందుటకు తన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తునుఅనుగ్రహించియున్నాడు. ఆక్రీస్తునీపాపములనుభరించి, నీకు ప్రతిగా చనిపోయినాడు "మనముయేసునందు, దేవుని నీతియగునట్లు పాపమెరుగని యేసును మనకోసరము పాపముగాచేసెను" (2 కొరింథీ 5:21) "మనము పాపములవిషయమైచనిపోయి నీతివిషయమై జీవించునట్లు యేసు తానే తన శరీరమందు మనపాపములను మ్రాను మీద మోసుకొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి" (1 పేతురు 2:24) మన పాపము యే విధముగా యేసు భగవానులమీద పెట్టబడినదో యిప్పుడు మనము గ్రహించలేము గాని మనపాపము ఆయన మీద మోపబడియున్నదని దేవుడు తన వేదమునందు చెప్పుచున్నాడు. స్నేహితుడా! నీ పాపము యేసుమీద మోపబడినది. ఆయన నీకు బదులుగా చనిపోయినాడు. ఇది సత్యము-దేవుడు అబద్ధమాడడు.



ఒకప్పుడు ఫిలిప్పిపట్టణమందలి చెరసాల నాయకుడు-పౌలు సీలలను భక్తులను "రక్షించబడుటకు నేనేమి చేయవలెన"ని ప్రశ్నించెను. అందుకు వారు "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీయింటివారును రక్షణపొందుదుర"నిచెప్పెను(అ. కార్య. 16:31) యేసు నీస్థానమందునిలచి నీపాపమును వహించి నీకు బదులుగా చనిపోయి, నిన్ను నీతిమంతునిగా తీర్చుటకు మరణమును జయించి లేచియున్నాడని నమ్ముము. ఇట్లునమ్మి ఆయన పేరట ప్రార్థించుము ఎందుకనగా "ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:13) అని వేదమందు వ్రాయబడియున్నది.

పాపిచేసిన మొదటి ప్రార్థన- "దేవా! పాపినైన నన్ను కరుణించుము" అని (లూకా 18:13) ఇప్పుడు నీవు పాపివైయున్నావని తెలుసుకొని మనస్తాపన నొందుచున్నావు. గనుకఇప్పుడేనీవు ఎచ్చటనున్నావో అచ్చటనే నీ హృదయమును దేవునితట్టుత్రిప్పి ప్రార్థించుము. దీర్ఘాలోచనఅవసరము గట్టిగాఅరచిచెప్పనక్కలేదు. నిన్ను రక్షించుటకుదేవుడు ఆశతో కనిపెట్టుచున్నాడు. గనుక "ఓదేవా! నేను పాపిని-అందుకై చింతించుచున్నాను. నన్ను కరుణించుము యేసు పేరట నన్ను రక్షింపుము," అని హృదయపూర్వకముగా ప్రార్థించుము. ప్రభువునామమునుబట్టి ప్రార్థించువాడెవడో, ("వాడెవడో" అను శబ్దమందు నీవును యిమిడియున్నావు) వాడు రక్షింపబడును. రక్షింపబడవచ్చును, రక్షింపబడవీలగును అనిచెప్పలేదుగాని "రక్షింపబడును" అను నిశ్చయమైనవాగ్దానము ఇయ్యబడియుననది.



దేవునిమాటనమ్మి, ఆయన కోరినట్లు ప్రార్థించి-ఆయనయందు నమ్మకముంచుటద్వార రక్షణపొందుము. నమ్ముము-నీవు రక్షింపబడుదువు. క్రైస్తవ దేవాలయముగాని, మఠముగాని, నీ నీతికార్యములుగాని నిన్ను రక్షించవు. యేసుతప్ప మరియెవరు నిన్ను రక్షించనేరరు. నీవు పాపివి-గాన నీవు చావవలెను (అనగా నరకమునకు పోవలెను) లేదా నీకు ప్రతిగా నీ స్థానమందునిలచి నీచావునుపొంది సమాధి చేయబడి తిరిగి లేచిన యేసునందు విశ్వాసముంచుము. పాపివైయున్నావనె ఎరుకకలిగినవాడవై, నిన్ను కరుణించి యేసుద్వారా రక్షింపుమని దేవుని నిప్రార్థించుము దేవుని మాటనమ్మి విశ్వసించుటద్వార రక్షణ పొందుము. "ఇంత మాత్రముచేత రక్షణకలుగ"దని నీవు చెప్పవచ్చును. అయితే నీవు రక్షింపబడుటకు యిది చాలును. అనేకులు ఈ సూక్ష్మమైన విధానముచే రక్షించబడిరి. (దేవునికి స్తోత్రము) ఈ విధానము దేవుడు తనవాక్యానుసారముగా యేర్పరిచిన